# వ్యభిచారం




టి. కృష్ణారావు

ఈ రోజుల్లో ఏ రోజు ఏ బందు జరుగుతుందో, ఏ నమ్మె జరుగుతుందో చెప్పలేకుండా ఉన్నాము. ముందుగా ప్రకటించినా గుర్తుంచుకోవడం కష్టంగా ఉంది. బందు అనో, నమ్మె అనో రాస్తా రోకో అనో ఏదో ఒక పేరుతో బస్సులు నడవవు అంటారు. పా ఉంతటవి నడవవు కదా! నడవరు అని అర్థం చేసికొనాలి మనం.

ఎలాగో బస్సులు నడవరు కదా అని ప్రయాణం వాయిదా వేసికొంటే పప్పులో కా లేసినట్లే. ఎందుకంటే 'పాక్షికం' అనే మాట ఇలాంటి నందర్భాలలో ఉపయోగిస్తూంటారు. ఇదెలా ఉంటుందంటే, ఇద్దరు ఆడవాళ్లు మాట్లాడుకుంటున్నారట. ఒ కావిడ అం దిట "అబ్బ ఏం జనం ఏ జనం అండీ నిన్న సినిమాకు నగం హాలు అంతా నిండిపోయింది."

దానికి రెండవ ఆమె "ఆ మరీ విడ్డూరంగా చెప్పకండి. అదే ఆటకు మా వారు కూడా వెళ్లారు నగం హాలు అంతా ఖాళీయేట, కదా?" అని నిలదీసింది. ఈ విధంగా సాగింది వాళ్ల నంభాషణ. నిజానికి వాళ్లు మాట్లాడుకోవటంలేదు పోట్లాడుకుంటున్నారు. ఈ బందులు, రాస్తారోకోలు కూడా నరిగ్గా ఇలాగే ఉంటాయి.

ఈ ధర్మ సూక్ష్మం తెలిసిన నేను ఆ రోజు బందు అని ముందుగా ప్రకటించినప్పటికీ యధావిధిగా టూర్‌కి బయలుదేరాను. కాని ఆ రోజు మాత్రం ఒక బస్సు గాని, టాక్సీ గాని, ఆటో గాని ఏదీ లేదు. రెండు గంటలు నిరీక్షించి చివరికి చేసేది లేక ప్రయాణం మానుకొని ఇంటి ముఖం పట్టాను. నన్ను చూస్తూనే మా ఆవిడ "వచ్చారా! అనుకుంటూనే ఉన్నా ఇవ్వాళ ఏదో ఒకటి ఇలాంటిది జరుగుతుందని శని. శనిగ్రహం" అంది. చివరి మాటలు వత్తి పలుకుతూ ఆ మాటలు నన్ను ఉద్దేశించి అన్నవని వేరే చెప్పనక్కరలేదు మీకు. అయినా చెక్కు చెదరకుండా, చిరునవ్వుతో [అది మా ఆవిడ దృష్టిలో వెకిలి నవ్వు] "వాస్తవంబున అల్పుడ నైన నన్ను ఒక మహాగ్రహంబుగ శెలవీయ అది నాకు మన్ననయంచు నే నని యెద". అది ఛందస్సులేని పారిజాతాపహరణ ఘట్టాన్ని అన్వయించాను. అటు నుంచి ఏ విధమైన స్పందనా లేదు. ఒక నాలుగు క్షణాలు నా ముఖంలోకి పరిశీలనగా చూసి [ఇందులో ఏమన్నా తనను గురించిన హేళన ఉందా? అని] అక్కడి నుండి కదలి వెళ్ళిపోయింది.

ఇంతకీ అసలు విషయం ఏమిటంటే మా ఆవిడ పూరీలు చేయాలని సంకల్పించింది. అదీ విశేషం. ఇందులో విశేష మేమిటి అని అనుకోకండి దయ చేసి. అలా అనుకొంటే నన్ను అపార్థం చేసికొన్నట్లే. మే మున్నది ముగ్గరమే అయినా మా ముగ్గురికి మాత్రమే చాలినంత మా ఇంట్లో వంట దగ్గర నుండి ఏ విధమైనదీ చేయబడదు. అలా అని దాన గుణం అని అనుకోకండి. మిగిలిన పదార్థాలు బయట పారేస్తుందే గాని తనకు నచ్చని - బిచ్చగాళ్ళకు మాత్రం దానం చేయదు. బిచ్చగాళ్ల విషయంలో కూడా నచ్చటాలు, నచ్చకపోవటాలు ఏమిటనేది, ఎంత విడ్డూరమైనా, ఇప్పటి వరకు నేను జీర్ణించుకోలేకపోయిన సత్యం అది.

ఆ రోజు ఆమె పూరీలు చేయాలని సంకల్పించి, తన స్నేహితురాళ్లిద్దరిని మా ఇంటికి పిలిచింది. వీళ్లందరూ కలిసి ఒక యజ్ఞం చేస్తారు. నాలుగిళ్లలోని వారికి సరిపడా ముడి సరకు, ఇంధనం మాత్రం మావే అయినా శ్రమను ముగ్గురూ సమానంగా పంచుకుంటారు. ఇంతవరకూ బాగానే ఉంది. కాని వాళ్లు "పనీ, పాట" అన్న రీతిలో అనేక [అ]పురాణాలు చెప్పుకుంటారు. శ్రమ తెలియకుండా ఉండటానికి అనుకుంటా. నేను ఇంట్లో ఉంటే వాళ్లకి ఇబ్బంది. నేను ఇవన్నీ పట్టించుకొనకపోయినా, నే నెక్కడ వింటానో అనే భయం వారి కుంటుంది. మరి అవి [అ] పురాణాలాయె. 'ఈ సంగతి నీ కెలా తెలుసు!' అని మీరు ప్రశ్నించవచ్చు నన్ను. మా ఆవిడ ఆ సోది కబురులన్నీ తిరిగి నాకు చెప్పబోతే నేను అయిష్టతను, అసహ్యాన్ని వ్యక్తపరచటమే మా ప్రళయ [ప్రణయ] కలహాలకు గల కారణాలలో ఒకటి.

అందుకే నేను ఇంట్లో లేకుండా ఉండాలని వారు ఆశిస్తారు. మా ఆవిడ నన్ను శనిగ్రహంగా భావించటానికి గల కారణం అది. భావిస్తే పరవాలేదు. బయటకు చెబుతుంది. ఆవిడ బలమైన విశ్వాసం ఏమిటంటే ఏ విషయానికైనా మొండిగా, గట్టిగా గొడవ చేస్తే ఎదుటి వాడు లొంగి తీరతాడు అని. అవి గల్ఫ్‌లో యుద్ధ వాతావరణం ఉన్న రోజులు. పేపర్ల నిండా అవే వార్తలు.

ఆ వార్తలు ఆవిడకు కలిగించిన స్ఫూర్తి ఎట్టిదనిన. "చూశారా అమెరికా వాడు ఎంత బలవంతుడైనా, ప్రపంచ దేశాలన్నీ ఎన్ని విజ్ఞప్తులు చేస్తున్నా కువైట్‌ను విడవకుండా, ప్రపంచాన్ని సద్దాం హుస్సేన్ గడగడ లాడిస్తున్నాడు. అఫ్టాల్ నిన్ను నేను లొంగదీయలేనా?" అని బాహాటంగా హావ భావ ప్రదర్శనతో అనటమే కాకుండా సద్దాం హుస్సేన్ ఫోటోని మా పడక గదిలో అంటించటం కూడా ఏకబిగిన జరిగిపోయింది.

ఈ చర్యలకు నాకు మతిపోయినంత ప నైంది. ఈ విషయం సదరు వ్యక్తికి తెలిస్తే ఘన సన్మానంతో మా ఆవిడను ఇరాక్‌కు ఆహ్వానించి ఉండేవాడు. ఎందుకంటే ఒక వర్గానికి చెంది - అందునా స్త్రీలలో, ఆసియా ఖండంలోని, తన


ఈ దీపావళి
శుభ సందర్భంలో
మీ కుటుంబానికి
సంతోషపు
వెలుగునివ్వండి



నేషనల్ ఎలక్ట్రిక్ కుక్కర్ వార్మర్
ఇండో మత్సుషిటా అప్లయన్సెస్ కంపెనీ లిమిటెడ్
II అంతస్తు, 3-5-822/డి, ఓల్డ్ ఎమ్.ఎల్.ఏ క్వార్టర్స్‌రోడ్డు, హైదర్‌గూడ
హైదరాబాద్ - 29, ఫోన్ : 241794.
ఉచిత వంటశిక్షణ తరగతులు : హైదరాబాద్ మరియు సికింద్రాబాదులో మాత్రమే
సంప్రదించండి : ఫోన్లు : 241794 , 812989.

ఏకైక వీరాభిమాని మా ఆవిడే గనుక.

ఆమె కాపురానికి వచ్చిన తొలి రోజుల్లో వ్యక్తపరచే ఒక్కొక్క అభిప్రాయానికి విస్తుపోవటం, ఆశ్చర్యపోవటం నేను! అసలు ఈ విధంగా కూడా ఆలోచిస్తారా? [ఫలానా వాళ్ల ఆలోచనా విధానం వర్ధిల్లాలి' అని గోడల మీద రాస్తూ ఉంటారు. కొంపతీసి వాళ్లదీ ఇటువంటి గోలేనా?] అని అర్థంకాక నేను జుట్టు పీక్కునే వాడిని. జుట్టు పీకటం అంటే గుర్తొచ్చింది.


ఒకసారి దేనికో ఆమె చెప్పినది యధాతథంగా అంగీకరించనందుకు భరించలేక నిజంగానే నా మీద పడి జుట్టు పీ కేసింది. నివ్వెరపోయాను ఒక క్షణం. కాని ఎందుకో ఆ విచిత్ర ప్రవర్తనకు నాకు నవ్వు వచ్చేసింది.

మా ఇంట్లో ఏ వస్తువు కూడా వంకరో, వగులో ఏదో ఒకటి లేకుండా ఉండదు. ప్రతి వస్తువు మరచిపోలేని అనుభవాలకి చిహ్నాంగా అలరారుతూ ఉంటాయి. మా ఇంటి బలమైన గోడలు రెండు అణు యుద్ధాలను, అనేక చిన్న చిన్న దాడులను తమ గర్భంలో కలిపేసుకొన్న చరిత్ర గలవి. అణుయుద్ధం అంటే అతిశయోక్తి అనుకోవచ్చు కాని ధ్వంసమై చిందరవందరగా పడి ఉన్న సామాను, కిలోల కొద్ది కంది పప్పులు, పెసరపప్పులు, బియ్యం ఇతరములు ఒక దానిలో ఒకటి విడదీయరా నంతగా కలిసిపోయి ఇల్లంతా చెల్లా చెదురుగా పడి ఉండటం, అందులో నూనె కారుతున్న పచ్చడి ముద్దలు, విరిగిన సీసా ముక్కలు, ఫాను గాలికి సీలింగ్‌కు ఎగసిన పిండి, దూది, దట్టమైన పొగ వలె ఇల్లంతా ఆవరించుకొని ఉంటే 'అణు ధూళి అంటే ఇదేనా?' అని అనిపించింది అంతే.

ఆ ఇంతి మనసులో ఏదీ దాచుకోదు పాపం. నా మీద తనకున్న కోపాన్ని తన శక్తి సామర్థ్యాలను ఆ విధంగా ప్రదర్శించింది అంతే! గతంలో నెత్తి మీద బొప్పి, అప్పడాల్ల కర్రలు గల కార్టూనులు చూసి 'మరీ చోద్యం' అనుకునే వాడిని. కాని పత్రిక లెపుడూ అబద్ధాలు వేయరని తెలిసికొనలేక పోయాను. పాపం ఏ మాటకు ఆ మాటే చెప్పుకోవాలి. మా ఆవిడ 'కాంతా కరవాలాన్ని' నా మీద ఒక్కసారి మాత్రమే ప్రయోగించింది. అంతేకాదు. మీదకు దూసుకు వచ్చే చెంబులను, కప్పులను, సాసర్లను లాఘవంగా తప్పించుకోవటం కూడా నేర్పించింది. కొన్ని నిజాలను నేను అంగీకరించక తప్పదు. ఇతరుల ముందు న న్నెప్పుడూ కొట్టలేదు, తిట్టింది అంతే. విచిత్రం ఏమిటంటే ఇ వన్నీ తలచుకొంటే [యుద్ధాలు మాత్రం] నాకు బాధ కలగదు - పైగా నవ్వుకుంటాను. ఇది గ్రహించిన ఆమె తన విధానాన్ని మార్చుకుంది.

మనమున విరిగిన అలుగులు' అనే సూత్రాన్ని గ్రహించిం దనుకుంటా! తన పోరాట సరళిని మార్చుకున్నది. దానిని రెండు అంచెలుగా ప్రారంభించింది. 'ద్విముఖ వ్యూహం' అన్న మాట.

ఒకటి. "నీవు ఎర్రగా ఉండవు'. 'నీ జుట్టు బా గుండదు." "నీకు పెద్ద ఉద్యోగం లేదు." "ఫలానా వాడు నాకు భర్త అయితే బాగుండి



ఉండేది" లాంటి మాటలు రహస్యం చెబుతున్నట్టుగా అనటం' నేను పొరపాటున నోరు జారితే 1:100 నిష్పత్తిలో నా జారిన నోరును సరి చేయటం.

రెండవది. దుష్ప్రచారం. శాడిస్టులు, అనుమానస్థుల, ఇతరత్ర భార్యలను వేధించుకుతినే వారు ఉంటారని మనం వింటున్నాం కదా! అవన్నీ నేనే, ఆ దుర్గుణాలన్నీ నాకు అపారంగా ఉన్నట్టు, పైకి మాత్రం మంచివాడిగా కనపడతానని. చాలా మంది నమ్మే విధంగా కథలల్లి కొంతవరకు సాఫల్యాన్ని పొందింది. ఇదీ రెం డంచెల పథకం అంటే. ఇ దంతా నాకూ చాలా ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. కాని వాస్తవం. ఉన్మాదం కూడా.

**ఇంక** ఆమె అభిప్రాయాలు ఎలాంటి వంటే, ఆమె ఎవరిని ఏ కారణంగా నిందించినా, నేను కూడా నిందించాలి. అలా చేయనందుకు 'నాతో నీకు అవసరం లేదా?' అని ప్రశ్నించింది. వంట చేయుటం, ఇంటి పని చేయుటం వరకే తన బాధ్యత పరిమితమట [ఇక్కడ సంపాదన ప్రసక్తి లేదు. ఆ అవసరం కూడా కలుగలేదు]. శారీర కావసరాల కొరకు 'భార్య' అన్న నీ చాభిప్రాయానికి, అందుకొరకు ఆమె ఏమి చెప్పినా గంగిరెద్దులా త లూపటానికి నేను ససేమిరా అంగీకరించలేను. కేవలం అవసరం కోసం, పనుల కోసం అయితే భార్య అనబడే ఇంతటి బాధ్యతను నెత్తి నెత్తుకొనవలసిన అగత్యం నాకే కాదు - ఏ మగవాడికీ లేదు. ఎందుకంటే అవన్నీ తక్కువ వ్యయంలో ఎక్కువ స్థాయివి కొదువ లే నంతగా దొరుకుతాయి. నా దృష్టిలో భార్యా భర్తల అనుబంధాన్ని పవిత్రమైనదిగా భావించలేని వారు 'స్త్రీ' అయినా, పురుషుడైనా నీచులే కాదు, అవివేకులు కూడా.

స్త్రీ వాదం పెరిగి వెర్రి తలలు వేస్తున్నదా? నిజానికి స్త్రీలు పూర్వకాలంలో ఎక్కువ సంతోషంగానూ, సుఖంగానూ ఉండేవారా? ప్రస్తుత కాలంలో సుఖంగా ఉంటున్నారా?, ఆలోచించవలసిన విషయమే. గయ్యాళి స్త్రీలు, మంచి స్త్రీలు, అలాగే సత్పురుషులు, దుష్టులు పూర్వమూ ఉండేవారు. ఇప్పుడూ ఉన్నారు. కాయకష్టం చేసే స్త్రీలు, విద్యల నభ్యసించిన స్త్రీలు పూర్వము ఉన్నారు. ఇప్పుడూ ఉన్నారు. నేటి రోజులలో మనకు కనిపించే ఈ చదువులూ, ఉద్యోగాలు వెనకటి రోజుల్లో పురుషులకు కూడా పెద్దగా లేవు. చాలా మంది ఉన్నది తినే వారు. అవసరాలు కూడా తక్కువే. వెనకటి రోజుల్లో స్త్రీలను ప్రేమగానూ, గౌరవంగానూ చూడలే దనా? అప్పటికంటే ఇప్పుడు స్త్రీలు ప్రేమగాను, గౌరవంగాను చూడబడుతున్నారా? సమాన హక్కుల సంగతి దేము డెరుగు కాని నిజానికి వచ్చిన ప్రగతి ఏమిటి?

'స్త్రీ గడప దాటరాదు' అన్న ఛాందస భావాల నుండి విముక్తి చెంది ప్రగతి మార్గంలోకి వచ్చినది ప్రధానంగా పురుషులే. ఆ విధమైన ఛాందస భావాలతో అన్ని విధాల అంతులేని బాధ్యతను మోసి బరువు దించుకున్నదీ పురుషులే. స్త్రీలు పున ర్వివాహం [భర్త బతికి ఉన్నా] చేసికొనటం మామూలు విషయమైపోతే [కొన్ని బలహీన జాతులలో ఇది మామూలు విషయమే] వరకట్న దురాచారం పూర్తిగా పోతే సుఖపడేది పురుషులే ముఖ్యంగా. 'అయ్యో, సమాన అవకాశం లేదే' అని బాధపడే వాళ్లు, ఇష్టంలేని వాళ్లు బలవంతంగా పీడించుకుతినే దుస్థితి ఉండదు. కాని పిల్లల భవిష్యత్తు, జాతి భవిష్యత్తు, కుటుంబ వ్యవస్థ పైననే ఆధారపడి ఉంటుంది. ఒక నియమం కొందరికి నష్టమైనా అందరి కొరకు అవసరం. కుటుంబ వ్యవస్థను కాపాడటానికి ఎవరో ఒకరి స్వేచ్ఛను అరికట్టక తప్పదు. అయినా వేగంగా మారే కాలంలో, మారుతున్న విలువలు 'స్త్రీ'

స్వేచ్ఛను అరికట్టనివ్వవు. మార్పు సహజం. సాంఘిక కట్టుబాట్లు కేవలం స్త్రీలకు మాత్రమే వర్తిస్తున్నాయా? పురుషులు కూడా వాటి నతిక్రమించలేరు. స్వార్థపరాయణత్వం అనేది ఒక జాతికి మాత్రమే పరిమితమై ఉంటుందా? ఎంతమంది ఆధునిక పతివ్రతలను భర్తలు తెలిసినా సరిబెట్టుకొనటంలేదూ? ఏదైనా సంబంధిత వ్యక్తులను బట్టి ఉంటుంది కాని జాతిని బట్టి ఉండదు. పురుషాధిక్య సమాజంలో, సమాజానికి అనుగుణంగా ఉండని పురుషుని, స్త్రీలే చిన్నచూపు చూస్తారు. ఏది ఏమైనా స్త్రీల ప్రగతి, అభ్యుదయం, సమాన హక్కులు అనేవి పురుష ద్వేషంగా మారి వక్రగతిని చరించరాదు.

ఈ ఆలోచనలన్నీ వివాహానికి పూర్వం నాకు లేవు. "ఉన్న ఆ స్తంతా పోయినా కోర్టు వ్యవహారాల గురించిన జ్ఞానం బాగా కలిగింది" అ న్నాడట వెనకటికి ఒకడు. అలా ఉంది నా పరిస్థితి. ఏదో 'భార్యను ప్రేమగా చూసుకోవాలి, ఆమె చేత ప్రేమింపబడాలి, చక్కటి కుటుంబ జీవితం ఉండాలి' అనే అభిలాష ఒకటే ఉండేది నాకు. ఇన్ని మతలబులు ఉంటాయని తెలియదు నాకు. 'నిష్కల్మషమైన ప్రేమ తిరిగి ప్రేమ నిచ్చును' అని ధృడంగా విశ్వసించాను. స్త్రీలలో అంతటి కఠిన మనస్కులు ఉండటం చాలా అరుదు. 'స్త్రీ సౌకుమార్యానికి మారుపేరు, చాలా విషయాలలో. సున్నితంగా ఆలోచిస్తుంది. సున్నితంగా పనులు చేస్తుంది. సున్నితంగా ఉంటుంది. సున్నితంగా మాట్లాడుతుంది స్త్రీ' అని అనుకునే వాడిని బ్రతికున్న రోజులలో.

ఈమె కాఠిన్యం మాత్రం శిలా సదృశ ం. సమాన హక్కుల కోసం స్త్రీలు పోరాటం చేస్తూ ఉంటారు. ఇది మామూలు విషయమే. కాని నా విషయంలో నేను కనీస హక్కుల కోసం గాంధేయ మార్గంలో పోరాటం [ప్రాధేయపడటం అనటం సమంజసం. మా ఆవిడతో గెలవలేను మరి] సాగిస్తున్నాను. తను వెలిబుచ్చిన అర్థంలేని, స్వార్థపూరితమైన అభిప్రాయాలకు గాని, తను చేసే అవకతవక పనులకుగాని నేను అహర్నిశం సంపూర్ణ సమర్థనను ప్రకటిస్తూ ఉండాలి. అలా చేస్తే నేను తనను ప్రేమగా చూసుకొంటున్నట్లు లెక్క ఆవిడ దృష్టిలో. నేను ఏమాత్రం ఏకీభవించకున్నా మార్పు సూచించినా, లేదా అనుకూలంగా స్పందించకున్నా చిత్ర విచిత్ర బీభత్సాలు వీరంగాలు వేసి నా నోరు మూయిస్తుంది. నేడు చూస్తున్న ఉగ్రవాద ఉన్మాదానికి - ఈ పోరాటానికి తేడా నాకు కన్పించటం లేదు. ప్రేమమూర్తులు, సమర్థులు అయిన ఎంతో మంది స్త్రీల గొప్ప గుణాలను ప్రత్యక్షంగా చూసిన నాకు నా స్వవిషయంలో ఈ వైపరీత్యం మింగుడుపడక, తొలి రోజుల్లో తిరగబడినా, ఒక స్థాయి నుండి క్రిందకు దిగజారలేని కారణంగా ఓటమిని అంగీకరించక తప్పలేదు.

అనుకోకుండా ఈ ఉచ్చులో చిక్కుకుపోయిన నేను ఎదిరించి నిలువ లేకున్నా పిక్క బలం చూపించవచ్చు. ఎందుకంటే ప్రేమాభిమానాలు అనేవి అదిలించి, బెదిరించి పొందేవి కావు. ద్వేషమే తప్పించి రాగ మనునది లేని బండ రాళ్ల చేత సరిగమలు పలికించగల నేర్పు నాకు లేదు. సృష్టిలో దేని పట్లా గౌరవభావం లేని పచ్చి భౌతికతత్వం గల మనస్కుల నుండి పొందే అబద్ధపు గౌరవం ఒక రోత, కాని, ఉచ్చులో చిక్కుకున్న నేను బయల్పడటం అంత సులభం కాదు. కారణం బలమైన రాగబంధం. అది నా బంగారు తల్లి. ఆ ముద్దు మాటలు, ఆ చిలిపి పనులు, తనకు మంచి భవిష్యత్తు - కుటుంబ వాతావరణం కల్పించవలసిన నా బాధ్యతను అహర్నిశం గుర్తుకు తెస్తాయి.

మా ఆవిడకు ఈ విషయం ఖచ్చితంగా తెలుసు. ఇది నా బలహీనతగా భావించే ఆమె మనస్తత్వం చూస్తుంటే కొన్ని నియమాలకు కట్టుబడి యుద్ధంచేసే శత్రువే మే లనిపిస్తాడు. 'వారి అనురాగం పండి' లేదా 'వారి నోములు ఫలించి' అని చదువుతూ ఉంటాము. కానీ నా బంగారు తల్లి మాత్రం ఒకరిపై ఒకరు గౌరవం, ప్రేమ లేకుండా మేము సాగించిన సంసారం కాని మ రేదో దాని ఫలితమే.